బేగడ రాగం    ఆదితాళం

పల్లవి
వినీలవేణి వినుతగుణ శ్రేణి  వినవే శర్వాణి

అనుపల్లవి
ఘనాఘనాంగుడౌ రామునిచేననుజ్ఞగొని గౌతమ
మునియొద్దకు జనెనహల్య మునీంద్రుడారాఘువుని జూచిపలికె

చరణం -౧
రంగదభంగ తరంగ గంగనుప్పొంగుచు దాటి విదేహ
రాజపురి చెంగటరాగనెరింగి జనకుడు చెలంగుచు నెదురుగను
రంగుగజని గాధేయునకును సాష్టాంగమెరగి పూజించి దిశలు
వెలుగంగజేయు చంద్రసూర్యులో సురపుంగవులగు నరనారాయణులో
శృంగారకళల బంగారుతళుకులనంగాను దగిన వీరలెవ్వరు
యెరుంగవలెనన దశరథాత్మజులు మంగళకరులు
ఈ రామలక్ష్మణులు మహాభుజుల్ ఘనులని మునిదెల్పెను